తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ బుధవారం, 17 జూలై 2024 పేజీల్-12

## 18న రైతుల కాతాల్లో రుణమాఫీ నగదు జమ

### రూ. 6వేల కోట్లకు పైగా జమ కానున్నట్లు తుమ్మల వెల్లడి

హైదరాబాద్,జూలై15: రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి సంబంధించి రైతుల ఖాతాల్లో ఈనెల 18న రూ.6వేల కోట్లకు పైగా జమ చేయనున్నట్టు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూమి పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని, కుటుంబ నిర్ధారణకే రేషన్ కార్డు ప్రామాణిక మని స్పష్టం చేశారు. అర్హులైతే రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, ఐఏఎస్‌లు, ఉన్నతాధికారులకు రుణమాఫీ ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల మంది రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకున్నారని తెలిపారు. దాదాపు 30లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు రూ.31వేల కోట్లు మిగతా 2లో..

# అన్నదాతలకు అండగా
# రైతు రుణమాఫీ పథకం

## ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేమం

ఎంతకష్టమైనా.. ఏకకాలంలో రైతు రుణమాఫీ

సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

విధివిధానాలపై విపక్షాల అభ్యంతరం

వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

### రుణమాఫీ నిబంధనలపై ఎంపి అరుణ మండిపాటు



హైదరాబాద్,జూలై16: అన్నదాతలకు అండగా నిలిచేది రైతు రుణమాఫీ పథకం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు .ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేం ఉంటుందన్నారు. ఎంతకష్టమైనా.. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి పంద్రాగస్టులోపు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీపై జూలై 15న తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని రాష్ట్ర? సర్కారు నిర్ణయించింది. అర్హుల గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని క్లారిటీ ఇచ్చింది. ఆగస్టు 15లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇందుకు సంబంధించిన మిగతా 2లో..

# ములుగు జిల్లాలో భారీ వర్షం


### ఉప్పొంగి ప్రవహిస్తున్న జంపన్న వాగు

హైదరాబాద్‌కు భారీ వర్షసూచన

అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశాలు

నగరంలో వరదలపై అప్రమత్తం

రంగంలోకి దిగిన అత్యసవర బృందాలు



**ములుగు,జూలై16:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు జలకళలను సంతరించుకుంటున్నాయి. ములుగు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. జిల్లాలోని ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, మల్యాల గ్రామాల మధ్యన జంపన్న వాగు పొంగి ప్రవహిస్తున్నది. బ్రిడ్జి దాటేందుకు ప్రజలు ఇబ్బందులు మిగతా 2లో..

# వినియోగదారులతో సింగరేణిది ప్రత్యేక అనుబంధం

### వారిని భాగస్వాములుగా గుర్తిస్తున్నాం: సిఎండి

హైదరాబాద్,జూలై15:రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న అనేక పరిశ్రమలకు బొగ్గునందిస్తున్న సింగరేణి సంస్థ తన వినియోగదారుల పట్ల స్నేహపూరితంగా వ్యవహరిస్తుందని సింగరేణి సంస్థ చైర్మన్ , ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. వారిని వినియోగదారులుగా కాకుండా ప్రగతి భాగస్వాములుగా గుర్తిస్తోందని, వారి సౌకర్యం కోసం ఒక ప్రత్యేక సమన్వయ సెల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ-వేలం వినియోగ దారులు, వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమాచార లోపం లేకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక మిగతా 2లో..

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి
# ప్రాధాన్యం

### పోలీస్ అధికారులకు డిజిపి జితేందర్ ఆదేశం

హైదరాబాద్,జూలై15: ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందించిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ జితేందర్ పోలీసులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో మంగళవారం కార్యాలయంలో డీజీపీ సమావేశమయ్యారు. ఆయా జిల్లాలు, కమిషనరేట్‌లకు పంపిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి చెందుతారన్నారు. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మిగతా 2లో..



# అన్నదాతలకు అండగా రైతు రుణమాఫీ పథకం

మొదటిపేజీ తరువాయి..

గైడ్‌లైన్స్‌ను అధికారికంగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల దాకా క్రాప్‌లోన్లు మాఫీ చేస్తారు. ముందుగా చెప్పినట్టు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య రైతులు తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. తాజా మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో ఉన్న రైతుల్లో అర్హులను ఎంపిక చేసే పక్రియ త్వరలోనే ప్రారంభిస్తారు. ముందుగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు గైడ్‌లైన్స్ చేరవేసి, ఆ ప్రకారం అర్హుల జాబితాలు సేకరిస్తారు. రూ.2 లక్షలకు మించి క్రాప్‌లోన్లు (అసలు, వడ్డీతో కలిపి) ఉన్న కుటుంబాలు ముందుగా బ్యాంకులకు బ్యాలెన్స్ అమౌంట్ కట్టాలి. ఆ తర్వాత మిగిలిన రూ.2 లక్షలను సర్కారు చెల్లిస్తుంది. అయితే తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది.

రుణమాఫీకి రేషన్ కార్డును ప్రాతిపధికగా చేసుకోవడంపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నమ్మకద్రోహంగా ఆరోపిస్తున్నాయి. భేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకునేందుకే ఫ్గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మండిపడుతున్నాయి. రైతులందరికీ మాపీ చేయాల్సిన ప్రభుత్వం వడపోతకు ఎక్కువ ప్రధాన్యాత ఇచ్చిందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. 2018 డిసెంబర్12 కంటే ముందు ఉన్న వారి రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రుణభారం తగ్గిస్తుందని అనుకుంటే... ప్రభుత్వం తన భారాన్ని దించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు, ప్రామాణికం అంటేనే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్గ÷తులకు రుణమాపీ చేస్తామని ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలతో మభ్యపెడుతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల రూపాయలు రుణాలు తీసుకున్న వారి జాబితాను వెంటనే రిలీజ్ చేయాలని మార్గదర్శకాలను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వాళ్లు, పింక్ కార్డు ఉన్న వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. లాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసింది బీజేపీ. ఆ పార్టీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... అందరికీ రుణమాఫీ ఇవ్వలేక ప్రభుత్వం కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. ఎన్నికల టైంలో హామీ ఇచ్చినప్పుడు ఇలాంటి షరతులు గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు అదే రేషన్ కార్డును ప్రామాణికంగా ఎలా తీసుకుటుందని నిలదీశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పీఎం కిసాన్ డేటాకు జోడిస్తే చాలా మంది నష్టపోతారని చెబుతున్నారు. రేషన్ కార్డుతో ముడిపెట్టడమే కాకుండా స్వల్ప కాలిక పంట రుణాలకే మాఫీ వర్తిస్తుందని చెప్పడం కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బే అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత నిరసనలు చేస్తున్నారని ఇప్పుడు రైతులు కూడా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. రేవంత్ సర్కార్ విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై పార్లమెంట్ సభ్యురాలు డీ.కే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామన్నారని... ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని కండిషన్స్ అంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో ఓట్లేయించుకున్నారని.. ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి షరతులు ఉండవు అని ఆనాడు చెప్పినోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారీగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారని... ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందన్నారు. ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఒక్క ఆర్టీసీ బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి.. ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరన్నారు. ఇప్పటి వరకు రూ. 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే.. రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరోజు బీజేపీ స్పష్టంగా ఇదే విషయాన్నీ చెప్పినా నమ్మలేదన్నారు. కాంగ్రెస్ ప్రభిత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పుర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బీజేపీ పోరాడుతుందని.. అప్పటి వరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

# ములుగు జిల్లాలో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

పడుతున్నారు. కాగా, నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వర్ణ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల దృష్ట్యా ప్రాజెక్ట్ గేట్లు తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉండొద్దన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దని హెచ్చరించారు. హైదరాబాద్‌లో భారీ వర్ష సూచనలపై ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్‌ఎఫ్ , ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పొన్నం సూచించారు. తం వర్షం కారణంగా ఇబ్బంది పడిన ప్రాంతాల్లోని ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని పొన్నం తెలిపారు. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేయించాలని సూచించారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. వర్షాలు కురిసినపుడు విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ , హెచ్‌ఎండీఏ వివిధ విభాగాల అధికారులు ప్రజలు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని పొన్నం సూచించారు. గ్రేటర్ లో వాతావరణ శాఖ వర్ష సూచన జారీ చేయడంతో క్షేత్ర స్థాయిలో వరద ను ఎదుర్కోవడానికి అత్యవసర బృందాలు సిద్ధంగా ఉన్నాయి. వర్షాలు కురిసిన సందర్భంలో వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద నీరు నిలిచి ఉండడం తో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో జిహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు ఎప్పటి కప్పుడు ఆదేశాలు జారీ చేసి అప్రమత్తం చేస్తున్నారు. అంతేకాకుండా సమీక్ష చేసి నిర్లక్ష్యం వహించిన క్షేత్ర స్థాయి అధికారులకు చర్యలకు హెచ్చరించడంతో అప్రమత్తంగా ఉంటున్నారు. తమ తమ పరిధిలో క్షేత్ర స్థాయి అధికారులు వాటర్ లాగింగ్ పాయింట్ లలో నీటి తొలగింపు కోసం నియమించిన మాన్సూన్ ఎమ్జ్గ÷న్సీ బృందాలు లేబర్ ను అప్రమత్తం చేసి నీటిని తొలగించడం జరుగుతుంది. వర్ష ప్రభావం వలన ఫ్లోటింగ్ మెటీరియల్ స్టాటిక్ బృందాలచే క్లీన్ చూపిస్తున్నారు. వర్షం నీరు వరద కాలువలో నిలువకుండా తొందరగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద కూడా కొందరు ఒక షెల్టర్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. పబ్లిక్ కు తెలియడానికి బ్యానర్ ఏర్పాటు చేసుకొని ఎప్పుడు వర్షం పడిన మేము సిద్ధం అంటూ తయారయ్యారు. వర్షం పడినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద నీరు నిలువకుండా వరద ను ఎప్పటి కప్పుడు తొలగించే విధంగా వెహికిల్ కు కూడా సిద్దం చేశారు. మాన్సూన్ ప్రణాళిక లో భాగంగా జోనల్ వారీగా టెండర్లు పిలవడం జరిగింది. మాన్సూన్ ఎమ్జ్గ÷న్సీ బృందాలు జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా 254 మాన్సూన్ ఎమ్జ్గ÷న్సీ బృందాలు, 238 స్టాటిక్ బృందాలు ఏర్పాటు చేశారు. వీరితో పాటు సి ఆర్ ఎం పి 29, ఈ వి డి ఎం 30 బృందాలు పనిచేస్తున్నాయి. అయినప్పటికీ వరద కాలవలో ఎ÷-లోటింగ్ మెటీరియల్ ను తొలగించి నీరు నేరుగా వెళ్లేందుకు దానితో పాటు వర్షపు నీటి ద్వారా వచ్చిన ఇసుక, మట్టిని తొలిగించి రోడ్డు ను శుభ్రం చేశారు. జిహెచ్‌ఎంసి పరిధిలో వరద వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిహెచ్‌ఎంసి కమిషనర్ నిర్దిష్ట మైన చర్యలు తీసుకున్నారు.

# బిఆర్‌ఎస్‌ఎల్‌పి విలీనానికి కదులుతున్న పావులు

## వచ్చేవారంలోగా ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు

**హైదరాబాద్,జూలై15:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొత్తం 26 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఏలను తమ పార్టీలోకి లాక్కోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు సమాచారం. బడ్జెట్ సమావేశం కంటే ముందే ఆ పనిచేయాలనుకుంటోంది. ఇప్పటికే 10 మంది ఎంఎల్ఏలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిపోయారు.

మరో 17 మంది కూడా బిఆర్ఎస్ కు నీళ్లొదులుకోనున్నారని వినికిడి. మూడింట రెండొంతుల మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించిన పక్షంలో, శాసనసభ్యులు పార్టీ మారిన తర్వాత రాజీనామా చేయవలసి ఉంటుంది, దాంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది అని చట్టం నిర్దేశిస్తోంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట ఎంఎల్ఏ కాలేరు వెంకటేశ్ త్వరలో పార్టీ మారనున్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన చివరి బిఆర్ఎస్ ఎంఎల్ఏ శేరిలింగంపల్లి ఎంఎల్ఏ ఆరెకపూడి గాంధీ. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జిహెచ్ఎంసి ప్రాంతంలోని 24 సీట్లలో ఒక్కటి కూడా గెలవలేకపోయినందున, తెలంగాణలోని కాంగ్రెస్‌కు గ్రేటర్ హైదరాబాద్ లో బలోపేతం కావడానికి బిఆర్ఎస్ ఎంఎల్ఏలు చాలా అవసరం. గతంలో టిఆర్ఎస్ అనుసరించిన విధంగానే ఎమ్మెల్యేలను చేర్చుకుని, తరవాత విలీనం ప్రతిపాదన తేనున్నట్లు తెలుస్తోంది. వచ్చేవారం అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ తంతు పూర్తి కానున్నట్లు సమాచారం

# వినియోగదారులతో సింగరేణిది ప్రత్యేక అనుబంధం

మొదటిపేజీ తరువాయి..

సెల్ ను ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. దేశంలోని ఏ ఇతర బొగ్గు సంస్థల్లో లేనివిధంగా సింగరేణిలో ఈ-వేలం వినియోగదారులకు అనేక వెసులుబాట్లను కల్పించామన్నారు. కోల్ ఇండియాలో ఈ-వేలం సేల్ ఆర్డర్ కాలపరిమితి కేవలం 45 రోజులు ఉండగా సింగరేణిలో ఇది 90 రోజులుగా ఉందని పేర్కొన్నారు. ఎవరైనా వినియోగదారులు ఈ కాల పరిమితిని ఇంకా పెంచమని సమంజసమైన కారణం చూపితే వారికి మరో 90 రోజుల పాటు సేల్ ఆర్డర్ కాల పరిమితిని పెంచే వెసులుబాటును కలిగిస్తున్నామన్నారు. ఈ సౌకర్యం కోల్ ఇండియాలో లేదని తెలిపారు. ఎవరైనా ఈ-వేలం వినియోదారుడు బొగ్గు తీసుకుంటున్న క్రమంలో సేల్ ఆర్డర్‌ను రద్దు చేసుకోవాలి అనుకుంటే ఆన్‌లైన్ ద్వారా ఆ విషయాన్ని తెలియజేస్తే , రద్దు పక్రియకు అంగీకరించటమే కాక వెంటనే సంబంధిత బొగ్గు డిపాజిట్ ను వెనక్కి చెల్లిస్తామని వెల్లడించారు. సింగరేణి బొగ్గుని వినియోగిస్తున్న సుమారు 80 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. సమావేశంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ జి.దేవేందర్, అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి. రాజశేఖర్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రవివాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి

# ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ చేయాలని చెప్పారు. తాను సైతం త్వరలోనే జిల్లాల వారీగా తనిఖీల చేపడుతానని తెలిపారు. తనతోపాటు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా వివిధ జిల్లాల్లో తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. హిస్టరీ షీట్‌ల సమీక్షించాలని, ఆయుధాల లైసెన్స్‌ల జారీపై జాగ్రత్త వహించాలని, శాంతి భద్రతలు మెరుగైన నిర్వాహణ, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. 'నేను సైతం' కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించడంతోపాటు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీఎం దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రతిపాదించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్, హైదరాబాద్ సీపీ కే శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీజీపీలు శిఖా గోయెల్, అభిలాష బిష్త్, వీవీ శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, స్టీఫెన్ రవీంద్ర కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 18న రైతుల కాతాల్లో రుణమాఫీ నగదు జమ

మొదటిపేజీ తరువాయి..

అవసరమని మంత్రి వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై వెంకట్ రెడ్డి

– వాహనదారులు ధృవీకరణ పత్రాలు కచ్చితంగా కల్గి ఉండాలి



**సిర్గాపూర్ జులై 16(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..మండల కేంద్రంలోని, మండల పరిధిలోని రోడ్లపై వాహనాలు నడిపేవారు వాహనాల ధృవీకరణ పత్రాలు ఆర్సి, ఇన్సూరెన్స్, పోలీషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండ కల్గి ఉండాలి. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏఎస్సై రవీందర్ గౌడ్, పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇందులో రెండు డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అలాగే 18 సం" లోపు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఒక వెల ఎవరైనా వాహనం ఇచ్చి మైనర్లు పట్టు బడితే బండి సీజ్ చేసి బండి యజమాని, తల్లి దండ్రులపై కేసు నమోదు చెస్తామని అన్నారు. ప్రతి వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండ కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు తక్షణమే అప్లై చేసుకోవాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

## బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించిన వాయిస్ ఫర్ గర్ల్స్

– కంగ్టి కేజీబీవీ పాఠశాలలో హర్ వాయిస్ క్యాంప్

– ఫీల్డ్ కోఆర్డినేటర్ జాడి శిభాశ్రీ



**కంగ్టి, జులై 16 (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి కేజీబీవీ బాల బాలికలకు మంగళవారం వాయిస్ ఫర్ గర్ల్స్ స్వచ్ఛంద దిశా కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ జాడి శిభ శ్రీ మాట్లాడుతూ కౌమార దశలో బాల బాలికలకు భవిష్యత్తులో బాల్యవివాహాలు అడ్డుకున్నందుకు, అవసరమైన ఆత్మవిశ్వాసాలను పెంపొందించడానికి హర్ వాయిస్ (దిశ)) ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. యుక్త వయసులో ఉన్న బాలబాలికలకు క్లిష్టమైన జీవిత, నైపుణ్యాలను , కమ్యూనికేషన్ కార్యక్రమం ద్వారా నైపుణ్యం ఏర్పడుతుందన్నారు భవిష్యత్తులో. ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదురుకోవడానికి బాధ్యతయుతంగా మనోధైర్యాన్ని పెంపొందించడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశారెడ్డి, రమ వాగ్దేవి, ప్రియాంక, శృతిలయ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, వీరామణి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేత



**సిర్గాపూర్ జులై 16(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు మల్లూరు సాయిలు కీర్తి శేషులు నరసవ్వ గారి సంతానం మల్లూరు రజిత, మల్లూరి మౌనిక కు ఎన్.టిటిడిఎటిఎ సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ మరియు చంద్ర శేఖర్ ఆచార్య సహకారంతో నిత్యావసర సరుకులు అందించారు. దాత :- తిప్పరాజు ప్రసాద్ కు కడపల్ గ్రామం తరపున మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ సేట్, విజయ్ రాజ్, ఎమ్.రామ్ రెడ్డి, వి.నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను "ఢీ" కొట్టిన కారు

– మహిళ మృతి, పలువురికి గాయాలు



**కోహెడ జులై 16 (ప్రజా జ్యోతి)** రాజీవ్ రహదారిపై వెళ్తున్నా.. ప్యాసింజర్ ఆటో ను, కారు ఢీకొన్న ఘటన కోహెడ మండలంలో.. మంగళవారం చోటుచేసుకుంది. కోహెడ ఎస్.ఐ కథనం మేరకు, జిల్లాలోని, బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర లక్ష్మి (50), భర్త దశరథం రెడ్డి, తన తల్లి గారి నుంచి, రేగులపల్లి కి ఆటోలో వస్తుండగా.. కోహెడ పరిధి శివార్, శంకర్ నగర్ వద్ద టిఎస్02 యుడీ 8502 ఆటో ను, కరీంనగర్ నుండి హైదారాబాద్ వెళ్తున్నా టీఎస్ 11 ఇఎల్ 3456 గల కారు ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న లక్ష్మి మహిళ తీవ్ర గాయాలతో అక్కడిక్కడే మృతి చెందింది. ఆటో డ్రైవర్ తో పాటు కారులో ఉన్న వారికి గాయాలవ్వడంతో.. చికిత్స నిమిత్తం వారిని సమీపంలోని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతురాలు భర్త దశరథం రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.



## తైక్వాండో రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు

– గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో మాస్టర్ బుద్ధారం రవికుమార్



**వనపర్తి టౌన్, జులై 16 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాల్లో సోమవారం జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి అన్నా చెల్లెలు ఎన్నికైనారు. బాలుర విభాగంలో బుద్ధారం లోకనాథ్, బాలికల విభాగంలో బుద్ధారం యశస్వి ఎంపికయ్యారు. అలాగే ఈనెల 19, 20, 21 తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సొంట శివలీల బ్లాక్ బెల్ట్ బిఎంఆర్కే తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ బుద్ధారం మురహరి, మాస్టర్ బుద్ధారం రవికుమార్ విద్యార్థులను అభినందించారు.

## కేఎల్ఐ కాల్వ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి) 16 జూలై :** వ్యవసాయ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం డి7, డి8, డి9 కాలువల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల పరిధిలోని తూడుకుర్తి శివారులో కే ఎల్ ఐ కాలువ పనులను పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలువ పనులు త్వరత గతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నూతన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.త్వరలోనే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామని అన్నారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొహరం పండుగకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు: మక్తల్ సిఐ చంద్రశేఖర్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి):** మొహరం పండుగ కు నారాయణపేట జిల్లా ఫోర్స్ తో పాటు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన మొత్తం 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఊట్కూర్ లోని రైతు వేదికలో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు సిఐ చంద్రశేఖర్,ఎస్ఐ ఎండి నవీద్ లు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఉట్కూర్ టౌన్ లో బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని బందోబస్తు ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది సంయమానం పాటించాలని, ఎవరికి ఎక్కడ కేటాయించిన స్థలంలో వారు విధులు నిర్వర్తించాలని సూచించారు. పిర్ల చావడి, మజీద్ ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో పోలీస్ పికెట్స్, పీర్ల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ డైవర్షన్, మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు జరగకుండా, ఆకతాయి నుండి మహిళల రక్షణ గురించి మఫ్టిలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలంతా కుల మతాల కతీతంగా ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని సిఐ గారు విజ్ఞప్తి చేశారు. అలగే సోషల్ మీడియా పై (ఫేస్ బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్) పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి అనుచిత పోస్టులు వైరల్ చేయరాదని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి సత్యనారాయణ, ఉట్కూరు ఇన్చార్జ్ ఎస్సై ఎండి నవీద్, మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి) 16 జూలై :** మొహరం పీర్ల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల చావిడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తూ పీర్ల పండుగను ప్రతి సంవత్సరం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అందరూ కలిసి మెలిసి జీవిస్తూ ఐక్యతను చాటుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ జబ్బార్, ఎండి ఖాజా,ఎండి రఫీ,ఖాజా బాబా, మైనుద్దీన్ మాజీ ఎంపిటిసి లక్ష్మారెడ్డిడిప్యూటీ, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కోతలు లేని విద్యుత్ అందించాలి

– ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ అందించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ ఆకస్మికంగా తనకి నిర్వహించారు. గత కొంతకాలంగా విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు తెలుపగా విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ డి ఈ ఈ,ఎ ఈ, సిబ్బందిని పిలిచి సమస్య తలెత్తిన కారణాలను అడిగి వాటి పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని,మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఎల్లుండి నుంచే పంట రుణాల రుణమాఫీ.. రైతు ఖాతాలోకి డబ్బులు..!

– మండ్ల దేవన్న నాయుడు, కాంగ్రెస్ నాయకులు




**వనపర్తి టౌన్, జులై 16 (ప్రజా జ్యోతి):** రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 18 నుంచి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మండ్ల దేవన్న నాయుడు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు వనపర్తి జిల్లా రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18నన రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల డబ్బులు జమ కానున్నాయని మొదటగా లక్ష వరకు ఉన్న రుణమాఫీ పూర్తిచేయనున్నారనీ అన్నారు. లక్షకు పైగా ఉన్న రుణమాఫీని ఆగస్టు 15వరకు పూర్తిచేస్తామని ప్రభుత్వం అధికారికంగా వెల్లడించిందని, గత ప్రభుత్వం 31 లక్షల రైతుల రుణమాఫీకి ఎగనామం పెట్టిందన్నారు. అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు రైతు రుణమాఫీ చేస్తానని 2018 ఎన్నికల్లో వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి 25 వేల చొప్పున నాలుగు సంవత్సరాల్లో మొత్తం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని కేసీఆర్ ప్రకటించారనీ దుయ్యబట్టారు. రైతులను పీడించి బ్యాంకులు ఇదిగో అదిగో అంటూ బి ఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు నానా కష్టాలు రైతుల అకౌంట్లను రైతు పైసలను వడ్డీల కింద బ్యాంకులో జమ చేసుకున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. 2003 జులైలో బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫాల్డర్ జాబితాలో చేసిన ఘనత టిఆర్ఎస్ కే దక్కిందని ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

# మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలి




**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 17 జూలై :** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని మున్సిపల్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తీసుకురావడం కార్మిక హక్కులను కాలరాయడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26000 చెల్లించాలని,కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చుకు 30000 రూపాయలు ఇవ్వాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులని పెంచాలని,జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్,జిల్లా సహాయ కార్యదర్శి చిన్న పోగ శ్రీనివాసులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# గణనాథుల విగ్రహాలను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి):** వినాయక చవితి ఉత్సవాలకు సిద్ధం చేసి ఉంచిన గణనాథుల విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం అర్ధరాత్రి మఖ్తల్ పట్టణంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో బురాన్ గడ్డ సమీపంలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయా స్థలంలో మఖ్తల్ పట్టణానికి చెందిన సతీష్ రెడ్డి అనే వ్యక్తి రాబోయే వినాయక చవితి సందర్భంగా గణనాథుల విగ్రహాల తయారీ కోసం షెడ్డు ఏర్పాటు చేసి వినాయకుని విగ్రహాలు తయారుచేసి షెడ్డులో ఉంచగా సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని కొందరు దుండగులు ఎవరూ లేని సమయాన్ని చూసి షెడ్డులోకి చొరబడి పదికి పైగా భారీ గణేష్ విగ్రహాలను చేతులు,తొండాలు, కాళ్లు విరగొట్టి ధ్వంసం చేశారు. విగ్రహాల వ్యాపారి సతీష్ రెడ్డి యధావిధిగా మంగళవారం ఉదయం గణేష్ విగ్రహాల తయారీ కేంద్రానికి వచ్చి చూడగా విగ్రహాలు దంసమై కనిపించడంతో ఆందోళనతో ఆవేదనకు గురయ్యాడు. వెంటనే జరిగిన సంఘటనపై మఖ్తల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా చంద్రన్న స్థలానికి పోలీసులు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. షెడ్డులో గణేష్ ఉత్సవాలకు తయారుచేసి ఉంచిన గణేష్ విగ్రహాలను దేవుని విగ్రహాలు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కాళ్లతో తన్ని పదికి పైగా విగ్రహాలను ధ్వంసం చేయడం వల్ల మూడు లక్షల నష్టం జరిగిందని సతీష్ రెడ్డి తెలిపారు. ఇట్టి సంఘటనపై గణనాథుల తయారీ షెడ్డు నిర్వాహకుడు సతీష్ రెడ్డి మఖ్తల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## లొంక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం



**పరిగి, జూలై 16 (ప్రజాజ్యోతి):** పరిగి మండల పరిధిలోని కాళ్లాపూర్ లోని లొంక ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం డీసీసీ ఉపాధ్యాక్షుడు లాల్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో సాగు భూమికి ఎసరు!

- మా భూముల జోలికొస్తే ఊరుకోం
- సీలింగ్ భూములు ఉండగా మా భూములు ఎందుకు
- తాండూరు ఆర్డీవోకు విన్నవిచ్చిన అప్పాయిపల్లి గ్రామస్తులు




**తాండూర్ జులై 16 ప్రజా జ్యోతి :-** అభివృద్ధి పేరుతో పేదల సాగు భూములను ప్రభుత్వం తీసుకోవడం సమంజసం కాదని కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామస్తులు తాండూరు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భూస్స చంద్రయ్య,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్, కళాకారుల సంఘం ప్రతినిధి కొత్తూరు బాలు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల పేరుతో పేదల భూములను ప్రభుత్వం భూసేకరణ పేరుతో బలవంతంగ లాక్కోడానికి ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. కోడంగల్ మండలంలోని సర్వే నంబర్ 702లో ప్రభుత్వ సీలింగ్ భూములు ఉన్నాయని గుర్తు చేశారు. అక్కడ మెడికల్ కళాశాలతో పాటు ఏవిదమైనా అభివృద్ధి పనులు చేపట్టిన అనుకూలమైన స్థలం అని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి తప్పుడు రిపోర్టు ఇస్తూ సర్వే నంబర్ 19లోని వ్యవసాయ భూములను భూసేకరణ పేరుతో తీసుకోవడం సరైన పద్ధతి కాదని అట్టి భూసేకరణను వెంటనే నిలిపివేలంటూ తాండూర్ ఆర్టీవో కార్యాలయంలో పలువురు రైతులు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల భూముల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. భూ సేకరణ చట్టం 2013 లోని సెక్షన్ 10 ప్రకారం (1) మేము కోరినచోట భూమికి భూమి(2) ఇవ్వకపోతే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఎకరానికి రూ 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి డిమాండ్ చేశారు. భూ సేకరణ పునరావాస చట్టం 2013లో సెక్షన్ 11(1) ప్రకారం భూ సేకరణ ప్రాథమిక ప్రకటన ప్రకటించి సంబంధిత వ్యక్తులందరి నుండి అభ్యంతరాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సంఘం ప్రతినిధులు , 19 సర్వే నంబర్ భూ భాదితులు శ్రీనివాస్, పకీరప్ప, అగ్గనూరు మల్లేష్, దుబ్బ బుగ్గప్ప, అమృతప్ప, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం

- కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ





**పరిగి, జూలై 16 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో మిషన్ భగీరథ నీటి పైపులకు కాలనీలో ఉన్న మున్సిపల్ బోర్లను మిషన్ భగీరథ పైప్ లైన్ కు కలపడం జరిగింది. ఈ క్రమంలో 14 వార్డులోని ఖాన్ కాలనీలో ఉన్న బోరును 1హెచ్పీ మోటార్ ను 6 హెచ్పీ మోటర్ తో మార్చారు. అదే విధంగా వివిధ బోర్లను మిషన్ భగీరథ పైపులను అనుసంధానం చేసి కాలనీలో మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ తెలిపారు. గత వారం రోజుల నుంచి మున్సిపల్ సిబ్బందితో సహా కలిసి పనులు చేస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా వాడకం లేని హ్యాండ్ పంపు బోరు ని రిపేర్ చేయించి ఆ బోరుకు కూడ మోటార్ బిగించి కాలని వాసులకు అందుబాటులో తీసుకొని వచ్చామని మీర్ తాహేర్ అలీ తెలిపారు.

# చేవెళ్లలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట



**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలో భగత్ సింగ్ కాలనీలో 'అమ్మ మాట అంగన్వాడీ బాట' కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు అఫియా నూర్జహాన్, జంగమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుంది అని తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారికి అవగాహన కల్పించారు.

అంగన్వాడి సెంటర్లో కల్పిస్తున్న సేవల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. దీనికి ముందు భగత్ సింగ్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పసికందు మృతిపై సీరియస్ .!

- మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్



**తాండూర్ జులై 16 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిలో మృతి చెందిన పసికందు ఘటనపై జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయ కర్త(డీసీహెచ్ఎస్) డాక్టర్ ప్రదీప్మంగళవారం ఆసుపత్రిని తనిఖీ చేశారు . ఈ ఘటన సమయంలో విధుల్లో ఉన్న వైద్యులపై సీరియస్ అయినట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లా కోడంగల్ మండలం రేగడి మైలారంకు చెందిన కవిత ఆదివారం ప్రసవం కోసం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మాతా శిశు ఆసుపత్రికి వచ్చిన విషయం తెలిసిందే. అదేరోజు ఆసుపత్రిలో చేరారు. ప్రసాదం కోసం వచ్చిన గర్భిణి స్త్రీకి ఆపరేషన్ చేసిన వైద్యులు మగ బిడ్డ పుట్టిందని చెప్పినట్లు గుర్తు చేశారు. పసికందు ఆరోగ్యంగానే ఉంది అని చెప్పిన వైద్యులు ఒక్కసారిగా పసికందు మృతి చెందినట్లు సమాచారం రావడంతో ఆందోళనకు గురైన శిశువు తల్లిదండ్రులు వైద్యుల తీరును తప్పు పట్టిన విషయం తెలిసిందే . తన భార్య ప్రసవం విషయంలో వైద్యులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రసవం కోసం వచ్చిన మహిళ కవిత భర్త శివకుమార్ ఆరోపించారు. సోమవారం రోజు ఘటన వెలుగులోకి రావడంతో జిల్లా వైద్యాధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ .ప్రదీప్ మంగళవారం రోజు తాండూరు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిని జిల్లా ఆసుప్రతి సూపరిండెంట్ డాక్టర్ మూర్తి, ఎంసీహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ అనిల్ తో కలిసి విచారణ చేపట్టారు.మహిళా ప్రసవం సమయంలో ఎవ్వరు విధుల్లో ఉన్నారు అనే దానిపై వివరణ చేపట్టారు. ప్రసవం తరువాత పసికందు బాగానే ఉందని, అయితే శ్వాసకోశ సమస్యతోనే మృతి చెందినట్లు తెలిపారు. జరిగిన ఘటనపై డీసీహెచ్ఎస్ డాక్టర్ మెమో జారీ చేసినట్లు తెలిసింది. విచారణ అనంతరం డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పసికందు మృతి ఘటనలో వైద్యుల నిర్లక్ష్యం ఏమి లేదని విచారణలో గుర్తించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి మెడిసిన్ స్టోర్ రూమ్‌లో గడువు తీరిన మెడిసిన్





**నవాబుపేట్ జూలై 16 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడం కోసం మెడిసిన్ ఓ గదిలో స్టోర్ చేయడం జరుగుతుంది. ఈ గదిలో రోగికి అవసరమైన మందులను సమకూర్చడం జరుగుతుంది. అయితే ఈ గదిలో తేదీ అయిపోయిన మందులు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలోని స్థానికులు అందించిన సమాచారం వారు తెలిపిన వివరాల ప్రకారం... నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగికి అవసరమైన మందులను సమకూర్చవలసిన ఆ గదిలో గడువు అయిపోయిన మందులు దర్శనమిస్తున్నయని ప్రజలు అంట్టునారు. ఈ గడువు అయిపోయిన మందులు వేరే గదిలో కానీ లేదా సంబంధిత శాఖకు వెనకకి పంపించడం కానీ ప్రభుత్వం ఆదేశాలు ఏ విధంగా అయితే ఉన్నాయో ఆ విధంగా చేయాలి కానీ రోగికి అవసరమైన మెడిసిన్ గదిలో వీటిని ఉంచడం సరైనది కాదని ప్రజలు అంట్టున్నారు.అనుకోని పరిస్థితుల్లో తేదీ చూసుకోకుండా రోగికి వినియోగిస్తే జరగరని ప్రాణ నష్టం జరుగుతుందని . రోగికి అవసరమైన మందుల విషయంలో ఆ మందులు గడువు ఉందా లేదా ఆ మందు యొక్క సమయం ముగిసిందా తెలుసుకోవలసిన డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే జరగరాని నష్టం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నింస్తునరు...? ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండడం కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూ కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందాలని తాపత్రయ పడుతుంటే ఓవైపు వైద్యుల నిర్లక్ష్యం దినదినానికి దిగజారుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్యులు సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు మెడిసిన్ పరిశీలిస్తూ జాగ్రత్త వహించాలని అంట్టునారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలు అంటున్నారు.

# మతి స్థిమితంలేని వృద్ధురాలు శివారెడ్డి పేట చెరువులో పడి మృతి

**వికారాబాద్ ప్రతినిధి,జూలై 16( ప్రజా జ్యోతి):** మతి స్థిమితం లేని వృద్ధురాలు ప్రమాదవశాత్తు శివారెడ్డిపేట చెరువులో పడి మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పూడూర్ మండలం, గొంగుపల్లి గ్రామానికి చెందిన జంగంగారి చంద్రమ్మ(65) గత శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయలుదేరింది. సాయంకాలనికైనా ఇంటికి రాకపోయేసరికి ఆమె కుమారులు నారాయణ, బందయ్యలు ఆ రోజు నుండి వెదుకు చున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వికారాబాద్ పట్టణ పరిధిలోని శివారెడ్డి పేట చెరువు సమీపంలో కొడుకు నారాయణ



వెతుకుచుండగా చెరువులో ఒక మహిళ బోర్లా పడి ఉన్నది, ఇది గమనించిన నారాయణ ఆమె శరీరం పైన ఉన్న చీరను బట్టి అలాగే చెరువు ఒడ్డున ఉన్న ఆమె సంచిని, మెడ పట్టిని బట్టి తన తల్లి చంద్రమ్మ లాగా ఉన్నదని ఇతరుల సాయంతో, మృతురాలు నీటిలోనుండి ఒడ్డుకు తీసుకువచ్చాడు. ఆమె తల్లి చంద్రమ్మ గా గుర్తించి, మృతురాలికి కండ్లు సరిగ్గా కనపడవని, మానసిక స్థితి సరిగ్గా ఉండేది కాదని, రెండురోజుల క్రితం మృతురాలు ఆ చెరువు వద్దకు వెళ్ళి కాళ్లు, చేతులు కడుక్కుందామని తన మెడ పట్టీని, సంచిని ఒడ్డున పెట్టి కాళ్లు, చేతులు కడుక్కుంటూ ఉండగా ప్రమాదవ శాత్తు చెరువులో పడి చనిపోయింది. తన తల్లి మృతిపై ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు కుమారుడు నారాయణ ఫిర్యాది చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు.

## విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నృత్య ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలి

– ఘటనపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదుచేయాలి

– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



మేడ్చల్ /మల్కాజ్ గిరి జిల్లా. జూలై.16(ప్రజా జ్యోతి) మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిపై పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి పుట్ట లక్ష్మణ్ ఆందోళన చేపట్టారు. అభం శుభం తెలియని చిన్నారులపై ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరం. ఘటనకు కారణమైన కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని,దీనికి పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాలని, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే ఇటువంటి పనులు చేయడం ద్వారా విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల యాజమాన్యం ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని, తల్లిదండ్రులకు భరోసానిచ్చి, పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యాసంస్థలో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండడానికి ఒక ప్రత్యేక కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, నాయకులు ప్రశాంత్, ఆకాష్, వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పురోగతికి కృషి చేయాలి

– జెల్లా సతీష్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే





హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి) : వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పురోగతికి విశేష కృషి చేయాలని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సమన్వయకర్త, భూగర్భ జలాల పురోభివృద్ధికి విశేష కృషి చేస్తున్న జెల్లా సతీష్ అన్నారు. జలమండలి, గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో గత నెల రోజులుగా చేస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం ఎస్సార్ నగర్ డివిజన్ లోని అమీర్ పేటలో జెల్లా సతీష్ ఇంటింటి సర్వే నిర్వహిస్తూ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉన్న విషయాన్ని పరిశీలిస్తూ ఇంటి యజమానులకు దానిని పునరుద్ధరణ చేయాలని కోరారు. అదేవిధంగా ఇంకుడు గుంతలులేని ఇంటి యజమాన్యాలను కొత్తగా నిర్మించుకోగలరని కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు. వర్షపు నీటిని ఏదో రకంగా భూమిలోకి ఇంకింపజేయాలని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకునే విధంగా మానవాళి తమ జీవన శైలిని మార్చుకోవాలని సూచించారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట ఐదు టీములు పదిమంది సమన్వయకర్తలతో ఇప్పటికీ 1387 ఇండ్ల సర్వే పూర్తి చేశామని తెలియజేశారు. సంస్థ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో సామాజిక బాధ్యతగా భావించి జల సంరక్షణ మన అందరి బాధ్యత అని స్వచ్ఛందంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు బక్కా గణేష్ యాదవ్, టీ.కళ్యాణ్, వై.శివారెడ్డి, కే.రఘురాం, బి.శ్రీకాంత్, కే.సౌజన్య, డి.రాజా, కే.సంతోష్, వి.పవన్ పాల్గొన్నారు.

## మెట్టు సాయికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా చైర్మన్ పదవి స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టిపిసీసీ లేబర్ సెల్ అధ్యక్షుడు వీరమల్ల వీరేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి దినేష్ రాజ్, జీహెచ్ఎంసీ టిపిసిసి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి ముద్దంగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం

– మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది

– సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌తో విలేకరుల సమస్యలపై చర్చలు జరుపుతున్నాం

– అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడేషన్ కార్డులు అందాల్సిన అవసరం ఉంది

– టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ





కూకట్‌పల్లి, జులై 16 (ప్రజా జ్యోతి) : విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీకి సన్మానం**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతె వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కూకట్ పల్లి, జులై 16 (ప్రజా జ్యోతి) : ఎల్లప్పుడూ కార్మికులకు పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా "నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ రెడీ మిక్స్" డ్రైవర్ గా రుస్తం అన్సరి, డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ విధులకు వెళ్ళలేదు. రెడీమిక్స్ కాంటాక్ట్ శివారెడ్డి డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల వేతనం 40వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపిస్తుండేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ కాంటాక్ట్ శివారెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి మే, జూన్ రెండు నెలల వేతనం 40 వేల రూపాయలు ఇప్పించాడు. డ్రైవర్ రుస్తం అన్సరీ, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి

– సీపీఎం పార్టీ జిల్లా సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, జులై 16 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ఫిరోజేగుడా లోని సివిల్ సప్లయ్ (ఏఎస్ఓ) సీనియర్ చెకింగ్ ఇన్స్పెక్టర్ రమేష్ కి అర్హులైన పేదలకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు ఇస్తాం అని ప్రచారం తప్ప చేసింది ఏమి లేదని, ఇప్పటి కైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలని అన్నారు. ప్రతీ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు లింక్ చేసారు కానీ రాష్ట్రంలో 11 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక కొత్తగా వివాహాలు చేసుకున్నా వారికి, పిల్లల పేర్లు చేర్చడం లో కూడా అథారిటీస్ రాలేదు అని ఏ ఎస్ ఓ లు చెపుతున్నారు. మీ సేవలో ఎన్ని సార్లు రేషన్ కార్డులు నమోదు చేసిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పి. శంకర్, సతీష్, భాగ్యలక్ష్మి, భారతి, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంతో సమానంగా బట్టి విక్రమార్క ఫోటో పెట్టాలి

– మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు డిమాండ్



**హైదరాబాద్, జులై 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో సీఎం రేవంత్ రేవంత్ రెడ్డితో సమానంగా డిప్యూటీ సీఎం బట్టి ఫోటో పెట్టాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగుల సమావేశం ఆయన నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మోత్కుపల్లి నర్సింలు మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డితో సమానంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫోటో తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆఫీసులో పెట్టాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా ఉన్నందుకే తనకు ఎంపీ ఎమ్మెల్యేగా అవకాశం రాలేదన్నారు. తనపై కొంతమంది కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మచ్చలేని నాయకునిగా 40 సం.లుగా ప్రజలకు సేవనందించానని ఈ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది రోజులుగా డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వాళ్ల బాధలు పట్టించుకోకుండా నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సింది పోయి ముళ్లకంచెలు వేసి కోడుతున్నారని, ఇదేనా ప్రజాస్వామ్యం అంటే ఇందుకోసమేనా కేసీఆర్ కాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెచ్చుకుందని మండి పడ్డారు. కేవలం ఉచిత బస్సు తప్ప పథకాలు ఏమీ అమలు కాలేదన్నారు.

రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటి నుంచి నేటి వరకు 30 సార్లుపైగా ఢిల్లీ ప్రయాణాలు చేస్తూ ప్రజాదనాన్ని లూటి చేస్తున్నారన్నారు. గిట్లనే ఉంటది అనుభవం లేని నాయకుడికి సీఎం పదవి కట్టబెడితే, ఒకవైపు రైతన్న మరోవైపు యువతను పట్టించుకునే పాపాన పోలేదన్నారు. తక్షణమే డిఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## కళ్యాణలక్ష్మి, షాది ముబారక్
## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జులై 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి లోని మండల కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 235 మంది లబ్ధిదారులకు కూకట్ పల్లి మ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గ కార్పొరేటర్లు, ఎంఆర్వోతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, ముద్దం నరసింహ యాదవ్, సబిహ గౌసుద్దీన్, పగడాల శిరీష బాబురావు,మహేశ్వరి శ్రీహరి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్
## సెల్ కూకట్‌పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా సప్పిడి భాస్కర్ నియామకం

– నియామక పత్రాన్ని అందజేసిన ప్రకాష్ గౌడ్



**కూకట్‌పల్లి, జులై 16 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లో జరిగిన టిపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సప్పిడి భాస్కర్ ను టిపీసీసీ లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్.ప్రకాష్ గౌడ్ సప్పిడి భాస్కర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చిన ఆర్. ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో లేబర్ సెల్ ను మరింత బలోపేతం చేస్తూ సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విదంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఛైర్మన్ నల్ల సంజీవరెడ్డి తోపాటు గ్రేటర్ కార్యదర్శి కర్కనాగరాజు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు, సప్పిడి వినీత్, అఖిలేష్, వీరేష్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలానగర్ డివిజన్
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**బాలానగర్, జులై 16 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ మరెన్నో ఉన్నత పదవులను చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున యాదవ్, కుక్కల రమేష్, లక్ష్మణ్, అస్లాం, మధురి రాము, సుధాకర్ రెడ్డి, ప్రసన్నకుమార్, శేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది



**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ అంగన్వాడీ కార్యకర్తల సంగం అధ్యక్షులు గూడవరమ్మ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట గుట్ట డివిజన్ డివిజన్ పరిధిలోని మద్దూర్ నగర్ అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి నాయకత్వన అంగన్వాడీ కార్యకర్తలకు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు కార్యకర్తలకు జీతాలు పెరగడంతో పాటు పిల్లలకు కూడా అన్ని వసతులు కల్పించబడతాయని జగదీర్ గుట్టడివిజన్లో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలవుతున్నాయని కబ్జాలను ఆపి అంగన్వాడి కేంద్రాల నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కే జగన్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి రేణుక సత్యలక్ష్మి ఉమారాణి సంతోషి ఆశ వర్కర్లు స్వప్న లక్ష్మి బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాన్ సూన్ రెగట్టా పోటీల్లో సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు

### – అండర్-16 విభాగంలో అగ్రస్థానంలో నిలిచిన గోవర్ధన్




**హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి) :** 15వ మాన్‌సూన్ రెగట్టా హెూరాహెూరీగా సాగుతోంది. హుస్సేన్ సాగర్ జలాల్లో జరుగుతున్న పోటీల్లో రెండో రోజు, మంగళవారం తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్-16 ఆప్టిమిస్ట్ క్లాస్ సబ్ జూనియర్ ఫ్లీట్ 12 రేసులకు గాను ఐదు రేసులు పూర్తయ్యే సరికి స్థానిక సెయిలర్ గోవర్ధన్ పల్లార తన మెరుపు వేగంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. రెండో రోజు మూడు రేసుల్లో పోటీ పడ్డ గోవర్ధన్ ఒకదాంట్లో మొదటి స్థానం మరో రెండింటిలో 8, 4వ స్థానాలు సాధించాడు. మెత్తంగా దేశవ్యాప్తంగా 39 మంది సెయిలర్లు బరిలో నిలిచిన ఈ విభాగంలో అతను అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టీఎంసీ మైసూర్ సెయిలర్ ఆకాశ్ తంగై రెండో స్థనాంలో, తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ మూడో స్థానంలో ఉన్నారు. అండర్-18 ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకు చెందిన వైష్ణవి వీరవంశం-శ్రావణ్ కేత్రావత్, తనూజ కామేశ్వర్-గణేవ్ పీర్కట్ల జంటలు పోటీపోటీగా తలపడుతూ తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. అండర్-18 ఐఎల్‌సీఏ 4 సింగిల్ స్కల్ హ్యాండర్ బాలికల విభాగంలో సోమ్యా సింగ్(మధ్యప్రదేశ్), ఆలియా సబ్రీన్(ఒడిశా) తొలి రెండు స్థానాల్లో ఉండగా, తెలంగాణకు చెందిన మాన్యా రెడ్డి మూడో స్థానంలో కొనసాగుతోంది.

## రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేని రైతు రుణమాఫీ అమలు చేయాలి: పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరు చూస్తూ ఉంటే తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన రైతు రుణమాఫీ చేస్తానని మెదక్ చర్చి సాక్షిగా ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా ప్రమాణం చేసి ఈ రోజున రైతు రుణమాఫీకి మెలిక పెట్టడం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల పైగా ఉన్నటువంటి రైతులకు రుణమాఫీ చేయాల్సింది ఉండగా ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం ఆహార భద్రత కార్డు తప్పనిసరి అని మెలిక పెట్టి కనీసం సగం మంది రైతులకు కూడా రైతు రుణమాఫీ అందకపోవడం, అదేవిధంగా రెన్యువల్ చేసుకున్నటువంటి రుణాలు వర్తించకపోవడం లాంటి షరతులు పెట్టడం సరికాదని తక్షణమే రైతులందరికీ రైతు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ 129 సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డిమాండ్ చేశారు. అటు రైతాంగానికి సాగునీరు అందించకపోగా, రైతుబంధు విషయంలోనూ, రైతుల రుణమాఫీ విషయంలో వ్యవహరిస్తున్నటువంటి తీరు రైతులను నడ్డి విరిచే విధంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతులకు అందవలసినటువంటి నిధులను ఆదా చేసుకొని పబ్బం గడిపే ప్రయత్నంలో ఉందన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో గత తెలంగాణ ప్రభుత్వం రైతుగానికి కరెంటు, సాగునీరు, తాగునీరు అందించిన ఘనత కేసిఆర్ దక్కుతుందన్నారు. కనీసం ఇప్పటికైనా రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని అంతేకాకుండా నిరుద్యోగులపై వ్యవహరిస్తున్నటువంటి కఠినమైన తీరును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి జూలై16/ తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు భాస్కరయ్య మృతి చెందిన విషయాన్ని ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న లితలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 సహాయము అందజేశారు,తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్,మోహన్ రెడ్డి, మీసాల మధు,పసుల మల్లేష్,పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య,మల్లయ్య, పెంటయ్య ,శ్రీను,నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మిద్దెం గూడ గ్రామానికి చెందిన లక్ష్మి భర్త చంద్రయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకున్నారు.వారి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద వారి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తన నివాసంలో వారికి 2,50,000 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. పేద ప్రజల ఆరోగ్యానికి రక్ష సీఎం రిలీఫ్ ఫండ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం,చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



### జగద్గిరిగుట్ట డివిజన్‌లో రోడ్డు వెడల్పు

## స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి )** జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని అవుట్ పోస్ట్. సర్కిల్. నందు దాదాపు 48 .లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే రోడ్డు వెడల్పు పనులను పనులకు మంగళవారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి . కలసి.కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట. అవుట్ పోస్ట్ సర్కిల్ నందు ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కనుక. రోడ్డు వెడల్పు. డివైడర్. వెయ్యాలని. అధికారులకు సూచించారు డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పన కోసం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో . జగద్గిరిగుట్ట. డివిజన్ ఏ ఈ . తిరుపతి. . ఏ ఈ . ఎలక్ట్రికల్. రాధాకృష్ణారెడ్డి.. గజేంద్ర బాబు. రవికుమార్. మల్లేష్ గౌడ్.వేణు యాదవ్. గిరిబాబు. పాపిరెడ్డి. సత్తిరెడ్డి. సంపత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## దళితులపై దాడులను అరికట్టాలి

### – జిల్లాల వారీగా విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి – డిబిఎఫ్ నేత పి శంకర్



**(ప్రజా జ్యోతి )16: జులై మెదక్** తెలంగాణ రాష్ట్రం లో దళితుల పై నిరంతరం జరుగుతున్న దాడులను ఆరికట్టెందుకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని మంగళ వారం నాడు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,మెదక్ జిల్లా దళిత సంఘాల నాయకులు ప్రజాభవన్ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడయతు రాష్ట్రంలో ప్రతి రోజు ఎదొచోట దళితుల పై దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయన్నరు..దాడులను ఆరికట్టి నిందితుల పై చర్యలు తీసుకొవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయడం లేదన్నారు.చట్టం ప్రకారం ఎఫ్ఐఅర్ నమోదు అయిన ఏడు రోజులలో బాధితులకు అందాల్సిన తక్షణ సహయం అందించడం లేదని.ఫస్ట్ పెజ్ నష్టపరిహారం కొసమే సంవత్సరం కు పైగా ఎదురుచూడల్సివస్తుందన్నారు. చార్జిషిటు వేసిన తర్వాత పూర్తిగా చెల్లించాల్సిన నష్టపరిహారం కోసం కేసు పూర్తి అయిన అందించకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షత ఏర్పాటు చేయాల్సిన హైపవర్ కమిటిని ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలలకొసారి సమీక్ష చెసి దళితుల పై దాడులను ఆరికట్టాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర స్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి ని ఎర్పాటు చేయాలి. కమిటిలో ఎస్సీ సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలన్నారు.అన్ని జిల్లాలలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి లు ఎర్పాటు చేయాలి.ప్రతి మూడు నెలకొకసారి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సమీక్ష సమావేశాలు ఎడాది అయిన నిర్వహించడం లేదన్నారు.41 సిఅర్పి పేరుతో నిందితుల కు స్టేషను బెయిల్ ఇవ్వడాన్ని నిలిపివేసి ఎస్సీ ఎస్టీ ల ప్రత్యేక రక్షణ చట్టం స్ఫూర్తి ని కొనసాగించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బాధితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాధితులకు న్యాయ సహకారం అందించాలన్నారు. నిందితులకు శిక్షలు పడటం లో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని విడనాడలన్నారు. ప్రతి జిల్లా కు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. దళితుల పై దాడులు జరిగె ప్రాంతాలను( ప్రొన్ ఎరియా) ప్రకటించి నివారణ చర్యలు చెపట్టాలన్నారు. బేగంపేట పోలీస్ స్టేషను పరిధిలో హత్యకు గురైన దళిత విద్యార్థి తరుణ్ కుటుంబానికి తక్షణ సహయం, నష్టపరిహారం, పునరవాసం అందించాలన్నారు.ఒయు పోలీస్ స్టేషను పరిధిలొ జరిగిన కిర్తన పాండు హత్య కేసులో బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలి.తుకారాం గెట్ పోలీస్ స్టేషను పరిధిలొ జరిగిన దళిత యువకుడు హత్య కేసులో మృతుడు బార్య ప్రియాంక (21)నష్టపరిహారం అందించి పునరాసం కింది ఇల్లు,ఉద్యోగం లెదా పెన్షన్ అందించాలన్నారు. ముషిరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత యువతి పై జరిగిన రెప్ కేసులో బాధితురాలుకు నష్టపరిహారం అందించాలి.గజ్వేల్ కోర్టు లో దళిత అడ్వకేట్ బత్తుల రాజు పై దాడి చెసిన నిందితుడైన పిపి,న్యాయవాది అశోక్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొత్తూరు దళిత యువకుల పై దాడి చెసిన నిందితులను అరెస్టు చేయాలి. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొత్తూరు లో దళిత మహిళ ఎల్లమ్మ పై జరిగిన హత్యయత్నం,భూకబ్జా కేసులో బాధితురాలకు సెకండ్ ఫెజ్ నష్టపరిహారం అందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో దళిత మైనర్ బాలుడు యాదగిరిపై జరిగిన దాడిలో నిందితుడు జగన్ మోహన్ రెడ్డిని అరెస్టు చేయాలి.మరో నిందితురాలు కళమ్మ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. ఈ గ్రామాన్ని కలెక్టర్, పోలీస్ కమిషనర్ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నష్టపరిహారం అందించాలన్నారు. సిఐ వేధింపులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట దళిత ఎస్.ఐ శ్రీ రాములు శ్రీ ను అత్యహత్యకు కారకుడైన సిఐ జితేందర్ రెడ్డి ని అరెస్టు చెయాలన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట గ్రామ దళిత మాజీ ఉపసర్పంచ్ కొమ్మాటి బాబుకు నష్టపరిహారం అందించాలన్నారు. నగరంలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషను పరిధిలో దళితగృహ కార్మికురాలైన యవతి పై జరిగిన రెప్ కేసులో బాధితు రాలుకు నష్టపరిహారం, పునరావాస కల్పించాలన్నారుకామారెడ్డి డిఎస్పి పరిధిలో పిబ్రవరి 2024 లో కులాంతాంర వివాహం చెసుకున్న దళిత యవతి దంపతులను వివస్త్రలను చేసి హత్యాయత్నం గురైన బాధితురాలకు నష్టపరిహారం పునరావాసం కల్పించాలని కొరారు.చిలకలగూడ పోలీస్ స్టేషను పరిధిలో నివసించే దళిత యువతి నవిన ను ప్రేమించి పెండ్లి చెసుకుంటానని గౌస్ అనె నిందితుడు గర్భం చేశాడన్నారు. బలవంతంగా గర్భాన్ని తొలగించెయించి పెండ్లి కి నిరాకరించాడన్నారు. బాధితు రాలు పిర్యాదు మేరకు పొలీసులు కేసు నమోదుచేసి.జైలుకు పంపగా తిరిగి వచ్చి కేసు తీసెయాలని భాధితురాలు పై ఒత్తిడి తెస్తు బెదిరింపులకు పాల్పడుతున్న గౌస్ పై చర్యలు తీసుకొవాలి. బాధితురాలుకు నష్టపరిహారం చెల్లించాలని శంకర్ డిమాండ్ చేశారు. బెల్లంపల్లి లో ఒంటరి దళిత మహిళల పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జాతీయ మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజివ ఉరుట్ల శివ పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర స్కూల్‌లో ఘనంగా ఆషాడం బోనాలు





వట్‌పల్లి, జూలై16 (ప్రజాజ్యోతి): వట్ పల్లిలోని అక్షర స్కూల్ లో ఆషాడం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా విద్యార్థులు నృత్యలతో ఆకట్టుకున్నారు. అనంతరం బోనాలు వట్పల్లి లోని దుర్గమ్మ తల్లీ ఆలయంలో సమర్పించారు. కన్నుల పండుగ గా జరిగిన బోనాల ఊరేగింపులో పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కలలతో అలరించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందిస్తూ..తెలంగాణ సంస్కృతిలో బోనాల పండగకు ప్రత్యేక స్థానం ఉందని, ఆషాఢ మాసంలో ఊరూరా బోనాలు గ్రామ దేవత దేవతలకు సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం అని, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఆచరించడం ద్వారా గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలనే సంకల్పంతో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందని అన్నారు.

# కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

– సిఐటియు నాయకులు బ్రహ్మయ్య, చందు నాయక్

– ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్మికుల దీక్షలు



యాచారం, జూలై 16 (ప్రజాజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందు నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా జీతాలు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందన్నారు. 20 ఏళ్లుగా కార్మికులు అప్పులు చేసి వండి పెడుతున్నారని అయినా ఇప్పటివరకు జీతాలు బిల్లులు చెల్లించలేదని కార్మికుల్ని ప్రభుత్వం విస్మరిస్తుందని విమర్శించారు. రూ. 10వేల వేతనం ఇస్తామని చెప్పి సీఎం ఆ దిశగా జీవో జారీ చేయలేదని అధికారంలోకి రాకముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి డిమాండ్లను సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరాహార దీక్షలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

– నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు




(ప్రజా జ్యోతి )16: జూలై మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని మడూర్, గవ్వలపల్లి ఆగ్రోస్ కేంద్రాలను సందర్శించి వాట్సాప్ మొబైల్ పై డీలర్లకు అవగాహన, రైతులు యాజమాన్య పద్ధతులపై పంటలు సాగు చేయాలని సూచించిన జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్. పలు ఆగ్రోస్ కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి, అనంతరం ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని ఆయన అన్నారు అయన శంకరంపేట ఏవో వెంట లక్ష్మీ ప్రవీణ్ పాల్గొన్నారు.

# త్యాగం, పోరాటానికి ప్రతీక 'మొహర్రం' : ఉస్మాన్



మౌలాలి, జులై 16,(ప్రజాజ్యోతి): త్యాగం, పోరాటానికి ప్రతీక 'మొహర్రం' అని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ ఎస్ మైనార్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ అన్నారు. మంగళవారం మౌలాలిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన 9వ రోజు మొహర్రం ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ.."మొహరం" కు తెలంగాణప్రాంతాల్లో ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. కుల, మత,వర్ణ, వర్గ బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా మొహరం జరుపుకుంటారన్నారు. వందలాది ఏళ్లుగా ఈ ఆనవాయతీ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జహంగీర్, సయ్యద్ జుబేర్, ఎండి ఇషాక్ , సయ్యద్ జియా, ఎండి ఇస్మాయిల్, ఎండి జహంగీర్, ముక్తార్, రాజుగౌడ్,ఆశోక్, హనుమాన్ నగర్ ముజావర్ మజీబ్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై షరతులు విధించడం సరైనది కాదు

– బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు



(ప్రజా జ్యోతి )16: జూలై మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని రుణమాఫీ చేస్తామనడం సరైనది కాదు ఎందుకంటే ఒక కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు వేరువేరు ఉంటే రెండు పట్టా పాస్ బుక్కులు ఉన్నాయి కానీ రెండు రేషన్ కార్డులు లేవు ఇలాంటి చాలామంది రైతులకు ఈ రేషన్ కార్డు ప్రామాణికం పెట్టడం సరైంది కాదు అయితే గతంలో మేనిఫెస్టోలో చెప్పినప్పుడు లేదా సీఎం రేవంత్ రెడ్డి గారు 9 తారీకు లోపు బ్యాంకుకు వెళ్లి 2 లక్షల లోపు రుణాలు తీసుకోండి నేను గెలిచిన తర్వాత మాఫీ చేస్తా అని చెప్పినప్పుడు రేషన్ కార్డు ఉన్నవాళ్లే పోయి రెండు లక్షల రుణాలు తీసుకొని అని రైతులకు చెప్తే బాగుండేది ఇప్పుడు అధికారంలోకి రాగానే ఇలాంటి కొర్రీలు పెట్టి ఎలాగైనా సరే లబ్ధిదారులను తగ్గించాలని ఉద్దేశంతో ఈ వాడపోతలు చేయడం జరుగుతోంది ఇది సరైన పద్ధతి కాదు మరియు అలాగే పట్టా పాస్ పుస్తకం మీద తీసుకున్న బంగారు ఆభరణాలపై కూడా రుణమాఫీ వర్తింపజేయాలి. ఇలా చేయడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని, మరియు వానకాలం స్టార్ట్ అయ్యి నాట్లు దాదాపుగా చివరి దశకు చేరుకున్నప్పటికీ ఇంకా రైతుల ఖాతాలో రైతు భరోసా ద్వారా రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చిన్న శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనిచో ప్రజలే ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్తారు.

పర్యావరణాన్ని పరిరక్షించడంలో తన వంతు పాత్రను పోషిస్తున్నటువంటి ఆటోడ్రైవర్ని అభినందించిన

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి ) పర్యావరణాన్ని పరిరక్షించడానికి తన వంతు పాత్రను పోషిస్తున్నటువంటి ఆటో డ్రైవర్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసి. అతను ఎల్లప్పుడూ ఇదే విధంగా పర్యావరణ పరిరక్షణ లో తోడ్పడి ఈ భూమిని కాలుష్య కోరల నుండి కాపాడాలని తెలియజేసిన .....టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో జగన్న సైన్యం అధ్యక్షుడు అందె లోవ కుమార్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పవన్ మరలింగ తదితరులు పాల్గొనడం జరిగినది.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి: డిఈ మహేష్

మౌలాలి, జులై 16, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం డిఈ మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు సంతోష్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, రాకేష్, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ తీరు బాధాకరం

నందివనపర్తి మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి



యాచారం, జూలై 16 (ప్రజాజ్యోతి): నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు బాధాకరమని నందివనపర్తి మాజీ ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల తరబడిగా నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు భర్తీ చేయాలని పోరాడుతున్నా ప్రభుత్వంలో చలనం కరువైందని మండి పడ్డారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కినాక హామీలను విస్మరించి తుంగలో తొక్కిందని అన్నారు. ఏరు దాటినాక బోడిమల్లన్న తరహాలో ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. నిరుద్యోగులు రోడ్డెక్కి గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని అన్నారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ధృతరాష్ట్రుని వలే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్డి ప్రభుత్వంగా దిగజారిందని విమర్శించారు. నిరుద్యోగులకు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అన్ని శాఖలో ఉన్న ఖాళీల భర్తీతోపాటు 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రస్తుతం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా జోగు శ్రీనివాస్ కురుమ జన్మదిన వేడుక



మౌలాలి, జూలై 16, (ప్రజాజ్యోతి): బీసీ కులాల ఐక్య వేదిక కార్యదర్శి జోగు శ్రీనివాస్ కురుమ తన జన్మదిన వేడుకను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు కాముల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఓల్డ్ సఫిల్ గూడలోని బీసీ భవన్ లో జోగు శ్రీనివాస్ కురుమ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఐలన్నతో పాటు బీసీ బంధు సోదరులంతా కలిసి జోగు శ్రీనివాస్ కురుమని పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ కులాల ఐక్య వేదిక అధ్యక్షులు కాముల్ల ఐలన్న మాట్లాడుతూ... తెలంగాణ మలి దశ రాష్ట్ర సాధనలో ముందు వరసలో నిలబడి పోరాడిన తెలంగాణ ఉద్యమ కారుడు జోగు శ్రీనివాస్ కురుమ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లవేళలా ముందుంటారని తెలిపారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తనను నమ్ముకున్న ప్రజల కోసం ఎంత త్యాగం చేయడానికైనా జోగు శ్రీనివాస్ వెనకడుగు వేయరని కొనియాడారు. బీసీల సంక్షేమం కోసం, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తున్నారని, నేడు మనందరి మధ్య తన జన్మదినోత్సవం ను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు తన సేవలు అందించాలని కాముల్ల ఐలన్న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, బీసీ నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, ఉపాధ్యక్షులు జినుకుంట్ల రమేష్ గౌడ్, కరణం గోపి, కార్యదర్శులు చేగూరి రామ్మోహన్ కురుమ, కాసర్ల నాగరాజ్, పిట్టల భాస్కర్ నేత, పరంధాములు కురుమ, జోగు కుమారస్వామి కురుమ, బొల్లు సంపత్ ముదిరాజ్, పేపర్ శ్రీనివాస్, కొండల్ గౌడ్, మక్తాల శంకర్ గౌడ్, కాశీనాథ్ యాదవ్, సంపత్, సుధాకర్, రమేష్, దశరథ్, లక్ష్మి నారాయణ, చంద్రభూషణ్, ఎన్. వెంకటేష్, నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు

– డ్రగ్స్ రహిత సమాజంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన సదస్సు

– యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: డీసీపీ సృజన



శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు మాదకద్రవ్య వినియోగంపై సైబరాబాద్ పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ..గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామన్నారు. డ్రగ్స్కు సంబంధించిన ఫిర్యాదుల కోసం 87126 71111 కి కాల్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అమృత ఫౌండేషన్ ఎన్ జి ఓ డైరెక్టర్, పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి కూడా ఈ సమస్యను ఉటంకిస్తూ, యువతులు మత్తుపదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తులను అంధకారంగా మారుస్తుంది, వారు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, అమృత ఫౌండేషన్ ఎన్జీఓ డైరెక్టర్, పరిశోధక సైకాలజిస్ట్ దేవికా రాణి, డబ్ల్యూ %డ% సి ఎస్ డబ్ల్యూ ఏసీపీ ప్రసన్న కుమార్, ఇన్ స్పెక్టర్ సునీత, ఏ హెచ్ టి యు ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు తదితరులు పాల్గొన్నారు

# బోనాల చెక్కులను పంపిణి

– కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఆషాఢమాసంలో మన తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున హయత్ నగర్ డివిజన్ లో ఉన్నటువంటి దేవాలయాలకు వచ్చిన చెక్కులను ఎల్. బి. నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటి సభ్యుకు అందచేయడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమం దేవాదాయ శాఖ సిబ్బంది మరియు ఎల్. బి. నగర్ నియోజకవర్గ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# బోనాల పండుగ ఆలయాల అభ్యిద్ధి కొరకు చెక్కులు పంపిణీ

– జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన చెక్కులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మన్సూరాబాద్ డివిజన్లోని వివిధ ఆలయాల కమిటీ సభ్యులకి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో తమ తమ ప్రాంతంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా చేసుకోవాలని ప్రజలకు తెలిపారు.



# రహదారుల శుభ్రత విషయంలో సిబ్బందితో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి): రహదారులను శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి సూచించారు. వ్యర్థాలను వెను వెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. అలాగే బస్తీ దావకన్, అన్నపూర్ణ సెంటర్లు కూడ పరిశీలించారు, ఇంకా కొత్తగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలో అన్నపూర్ణ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు. బయో డైవర్సిటీ, కొత్తగూడ కూడళ్ళు, రాడిసన్ హోటల్ రోడ్, మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో జడ్సీ ఉపేందర్రెడ్డి బుధవారం పర్యటించి పారిశుధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకొనకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారీ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. జడ్సీ వెంట డిసి సర్కిల్ 20 అమోహ్, డాక్టర్ నాగేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి అభినందనలు: జలగం రామచంద్ర గౌడ్



తిరుమలగిరి ప్రజా జ్యోతి ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపి లకు ట్రెనింగ్ క్లాసులు నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పినందుకు గాను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి సంబంధించి మన రాష్ట్ర ఆర్ఎంపీ పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి వెంకన్న ముఖ్యమంత్రి కలిసి గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను మరియు హైకోర్టులో మన ఆర్ఎంపి పి.ఎం.పి లకు అనుకూలంగా విజయం సాధించి దానిని అమలుపరచుటకు గత ప్రభుత్వం తత్సారం చేసిందని గుర్తు చేసి రాతపూర్వకంగా అన్ని దానికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి అందిచ్చి ఈరోజు మన ముఖ్యమంత్రి ద్వారా ఆర్ఎంపి పిఎంపి సోదరి సోదరులకు గుర్తింపు ఇచ్చే విధంగా కృషిచేసిన వెంకన్న మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దీనికి సంబంధించి సహకరించిన అందరి మంత్రులకు మరియు శాసనసభ్యులకు మేము రుణపడి ఉంటామని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తిరుమలగిరి మండలం జలగం రామచంద్రన్ గౌడ్ అధ్యక్షుడు. కార్యదర్శి నాగరాజుగౌడ్ ట్రెజరర్ శ్రీనివాస్ తెలియజేశారు

# మతసామరస్యానికి ప్రతీకగా మొహర్రం సంతాపదినాలు

– మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



(ప్రజా జ్యోతి జులై16/ తలకొండపల్లి) మొహరం సాంప్రదాయ సంతాపదినాలను పురస్కరించుకొని మంగళవారం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలోని పీర్ల చావిడిలో ప్రతిష్ఠించిన పీర్లను కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సందర్శించి దట్టీలు సమర్పించారు. సామరస్యతకు ప్రత్యేకగా మొహర్రం సంతాప కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, ఖాజా, శ్రీరామ్, శ్రీకాంత్, రమేష్, బాబా, రఫీ, పరంధాములు, ముజ్జు, శేఖర్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై గుంతలు పూడ్చే వారు లేరా?

- ఏండ్లు గడుస్తున్న పట్టించుకోని అధికారులు నాయకులు
- గుంతలతో వాహనాలలో పొంచి ఉన్న ప్రమాదం
- చాలాసార్లు మా సొంత దబ్బులతో గుంతలు పుల్చాం
- వెంటనే ఆర్ అండ్ బి అధికారులు సమస్యను పరిష్కరించాలి
- టైర్ పంచర్ షాప్ యజమాని మహమ్మద్ అష్రఫ్





**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ ముందు గల హైదరాబాద్ టు వికారాబాద్ జాతీయ రహదారిలో వర్షాకాలం వస్తే చాలు భారీగా వర్షపు నీరు నిండి పెద్ద పెద్ద గుంతలు పడడం జరుగుతుంది.ప్రక్కనే ఉన్న టైర్ పంచర్ షాప్ యజమాని మహమ్మద్ అష్రఫ్ చాలాసార్లు మా సొంత ఖర్చులతో గుంతను పూర్చం అయినా రోడ్డుపై ఏర్పడిన గుంతలకు శాశ్వత పరిష్కారం లేదు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా వర్షపు నీటితో రోడ్డు పూర్తిగా కృంగి కృంగిపోయిందని వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా ఇక్కడే నిలవడంతో కృంగిన రోడ్డుపై భారీ లోడ్ లతో కలిగిన వాహనాల రాకపోకలతో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయని,ఈ రోడ్డుపై కొత్తగా ప్రయాణం చేసే వాహనదారులు అనేకసార్లు ఆ గుంతలలో పడి గాయాల పాలయ్యారని అదృష్టం బాగుండి ఎవరి ప్రాణాలు పోలేవని,ఆర్టీసీ బస్సు లు భారీ లోడు కలిగిన లారీలు అయితే ఆ గుంతలలో ఒక్కవైపు ఓరుగుతున్నాయని,చూస్తున్న మాకు ఆ వాహనాలు కింద పడతాయేమో నన్న భయం కలుగుతుందని,ప్రతి సంవత్సరం మేము మా తోటి మిత్రులు కలిసి ఈ గుంతలలో ఇసుక కంకర వేసి పూడు-స్తున్నామని,ఈ వర్షపు నీరు నిలువకుండా ఉండేందుకు రోడ్డు ప్రక్కన నుండి కాలువ నైన తీయాలి లేదా కృంగిన రోడ్డును మరమ్మత్తులు చేసి హైట్ చెయ్యాలని,లేకపోతే వాహనదారుల ప్రాణాలకే ప్రమాదమని ఇదే రోడ్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ కు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ వెళ్తుంటారని చేవెళ్లలో పనిచేసే అధికారులు రాజకీయ నాయకులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారని మరి వారికి ఈ సమస్య కనబడడం లేదేమోనని,ఎవరి ప్రాణాలు పోతే మాకు ఎందుకులే అన్నట్టుగా చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని ఇది ఎవరి ఇంటి ముందు ఉన్న సమస్య కాదు 24 గంటలు వాహనదారులు ప్రయాణిస్తున్న రహదారి కాబట్టి రాజకీయ నాయకులు ప్రత్యేక చొరువ తీసుకొని ఆర్ అండ్ బి అధికారులా తో వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ కోసం పని చేస్తా

- గౌరవ అధ్యక్షులుగా తిలక్
- నియామక పత్రం అందజేసిన ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు



**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఏపి మీడియా అకాడెమీ విశ్రాంత సెక్రటరీ మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ ను నియమించినట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం తిలక్ కు నియామక పత్రం అందజేశారు. మీడియా రంగం తోపాటు ప్రభుత్వ అధికారిగా ఆయన సుధీర్ఘ అనుభవం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి, రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మేడవరపు రంగనాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమానికి, అదేవిధంగా రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన సేవలను గుర్తించి ఇంతటి పెద్ద బాధ్యతను తనపై ఉంచినందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తిలక్ ను మేడవరపు రంగనాయకులు మరియు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బోడపాటి సుబ్బారావు, కె. నారాయణ, సాయి చంద్ తదితరులు దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ను ఆ సంఘం గౌరవ అధ్యక్షులు మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ దుశ్శాలువ తో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా సేవలందించాలి

- శామీర్ పేట మండల పరిషత్‌లో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి సైదులు



**శామీర్ పేట్, జులై 16 (ప్రజాజ్యోతి)** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి మంచి సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సైదులు అధికారులకు సూచించారు. మంగళవారం శామీర్ పేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా సేవలందించాలని తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించిన అధికారులను తాను ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. గ్రామాలలో అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మామతాబాయి, తహసిల్దార్ యాదగిరి రెడ్డి, మండల పరిషత్ సూపరింటెండేంట్ సంపత్ కుమార్, ఎంఈఓ వసంతకుమారి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి కాపాడటం మనబాధ్యత


- తుంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు



**శామీర్ పేట్, జూలై 16,(ప్రజాజ్యోతి)** ఖాళీ ప్రదేశాలు ఎక్కడ ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని తూముకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ పోతాయిపల్లిలోని ప్రభుత్వ పార్కులో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమము ప్రతి ఒక్కరు పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అత్యధికంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేటి మొక్కలే భవిష్యత్ తరాలకు వృక్షాలుగా మారి ప్రాణవాయువుని అందిస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ వన మొహత్సవం కార్యక్రమములో భాగముగా తూంకుంట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి కాలనీలా రోడ్లు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఇంటింటికి 6 మొక్కల పంపిణి చేయాలని చెప్పారు. ఈ వన మహోత్సవంలో భాగంగా ప్రతి రోజు 16 వార్డులలో చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యుల సమక్షములో వన మహోత్సవం కార్యక్రమము చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రములో మున్సిపల్ ప్రజలు తమ వంతు భాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు హరి బాబు, నర్సింగ్ రావు గౌడ్, కో- ఆప్షన్ సభ్యులు మిర్జా షఫీ ఉల్ల బైగ్, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్. వార్డు ఆఫీసర్లు. బిల్ కలెక్టర్లు, జవాన్లు, హరిత హారం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంచర్లకు రైతుబంధు.. ప్రభుత్వ ఖజనాకు గండి..!





**శామీర్ పేట్, జూలై 16, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతుబంధును అక్రమ మార్గాల్లో రియల్ మాఫియా ప్రతి ఏటా లక్షలాది రూపాయల రైతుబంధును యధేచ్చగా దోచుకుంటున్నారు. అక్రమంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలాది రూపాయల సొమ్మును దోచుకుంటున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారుల సహాయ సహకారంతోనే రైతుబంధు నిధులు స్వాహా చేస్తున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమార్కులు అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో అధికారుల అండదండలతో లే అవుట్ గా మారిన భూమికి ధరణి పాస్ బుక్కులు, ఆ పై రైతు బందును దర్జాగా పొందారు. ఈ అక్రమార్కులు 2021 నుంచి 2024 వరకు మూడేళ్ళ పాటు రూ.1,61, 375 రైతుబందు సొమ్మును స్వాహా చేశారు. కొందరు స్థానిక రైతులు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరుపగా ఈ ఆక్రమ తంతు బయటపడింది. పట్టా భూమిని 2003 లో లేవుట్గా చేసిన ఈ ఆక్రమ తంతు వివరాలీలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్ పేట గ్రామ రెవిన్యూ పరిధిలోని దర్గా చౌరస్తా సమీపంలో గల ప్రజయ్ ఇంజనీర్స్ సిండికేట్ (సెలబ్రిటీ రిసార్డు) పక్కన సర్వేనెంబర్లు- 1211, 1213/ఎ, 1214, 1215, 1216 లలో 11- 26 ఎకరాల వ్యవసాయ పట్టా భూమిని 2003 లో జయఈశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి, రాజవెంకట్ రెడ్డిలు కొనుగోలు చేశారు. అనంతరం ఈ భూమిని గ్రామ పంచాయతీ నుంచి లేవుట్ అనుమతి పొంది ప్లాట్లుగా మార్చారు. అక్రమంగా పొందిన పాస్ పుస్తకాలను రద్దు చేసి రైతుబందు సొమ్మును ప్రభుత్వం రీకవరి చేయాలి....శామీర్ పేట గ్రామ రెవెన్యూ పరిధిలో లేవుట్ల భూములకు భూ యజమానులు జయఈశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి, రాజవెంకట్ రెడ్డిలు అక్రమంగా పొందిన రైతుబందు సొమ్ము రూ. 1, 61,375 ను ప్రభుత్వం వెంటనే రీకవరి చేయుటకు సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే లేవుట్ ప్లాట్లకు అక్రమంగా పొందిన ధరణి పట్టాదారు పాస్ బుక్కులను వెంటనే రద్దు చేసి అవినీతికి, అక్రమాలకు పాల్పడిన సంబందిత రెవెన్యూ అధికారులను, భూ యజమానులను ఉపేక్షించకుండా తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.